GITAM UNIVERSITY
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM • HYDERABAD • BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం

## విశాఖపట్నం

# సింగపూర్ సదస్సుకు గీతం ఫార్మసీ విద్యార్థులు

ఈ నెల 10, 11 తేదీలలో సింగపూర్‌లో జరగనున్న 8వ అంతర్జాతీయ బయలాజికల్, బయో మెడికల్, మెడికల్ మరియు ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అంతర్జాతీయ సదస్సులో గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు హాజరు కానున్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీలో ఎమ్.ఫార్మసీ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులు ఇ.అమూల్య, ఎమ్.శివశృతి, వి.కుందన, టి.ఎన్.ఎస్.ఎగ్నేస్, జి.అభిషిక్త పాల్గొని తమ అధ్యయన పత్రాలను సదస్సులో వివరించనున్నారని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి తెలిపారు. ముఖ్యంగా రోగి శరీరంలో అత్యంత వేగంగా కరిగిపోయే టాబ్లెట్లు, గ్యాస్ట్రో ఎటెంటివ్ డోసేజ్ విధానాలు అనే అంశం పై గీతం విద్యార్థులు డాక్టర్ ఆర్.సంతోష్‌కుమార్ నేతృత్వంలో జరిపిన అధ్యయన వివరాలను అంతర్జాతీయ వేదికపై వివరించే అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ అభినందించారు. ఇది ఇతర విద్యార్థులకు స్ఫూర్తి కాగలదన్నారు.

## అంతర్జాతీయ వాణిజ్య విద్యలో పిహెచ్‌డి అడ్మిషన్లు

గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) పార్ట్ టైమ్ మరియు ఫుల్ టైమ్ పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోందని రీసెర్చ్ ప్రోగ్రామ్స్ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఆర్.వెంకటేశ్వర్లు తెలిపారు. అంతర్జాతీయ వాణిజ్యం, అంతర్జాతీయ బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్, ఆపరేషనల్ రీసెర్చ్, గ్లోబల్ లాగిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై పరిశోధన జరపాలనుకునే వారికి ఈ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 14వ తేది లోగా దరఖాస్తులు అందజేయవలసి ఉంటుందని, అర్హతలు పరిశీలించిన అనంతరం ఈ నెల 21వ తేదిన రీసెర్చ్ అడ్మిషన్ టెస్ట్ మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. ఇతర వివరాలకు **www.gsib.org** ను రీసెర్చ్ అడ్మిషన్స్ ఛైర్‌పర్సన్ మొబైల్ నెంబర్ 9441354376 ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

**తేది: 09-08-2017,** — **ఎన్.వి.నరసింహం**

**విశాఖపట్నం.** — **పత్రికా సంబంధాల అధికారి**